



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 1 డిసెంబర్ 2024   4 పేజీలు

విద్యార్థులకు అందిస్తున్న

# భోజనం నాణ్యత కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**సూర్య, కామారెడ్డి బ్యూరో**

పాఠశాలలు, వసతి గృహాల్లోనీ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత కలిగి ఉండే విధంగా ఆయా ఇన్చార్జిల పర్యవేక్షణ నిర్వహిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులకు ఆహార భద్రత పై ఓరియంటేషన్ కమ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న వార్తలపై జిల్లాలోని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం, వసతి గృహాల్లోని విద్యార్థులకు రుచికరమైన, నాణ్యత గల భోజనం అందించాలని తెలిపారు. ఫుడ్ పాయిజన్ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు కలుషితం, వస్తువులు, పదార్థాలు గడువు తేదీ ముగిసినవి వాడకుండా చూడాలని తెలి పారు. బియ్యం లో పురుగులు ఉండకుండా, వంటలు వన్డే ముందు పరిశీలించాలని తెలిపారు. పురుగులు పట్టిన బియ్యం ను పౌర సరఫరాల సంస్థకు తిరిగి పంపించాలని సూచించారు. ఎలుకలు రాకుండా చర్యలు తీసుకోవాలని, సరుకులు, బియ్యం సంచులను బెంచీలపై ఏర్పాటు చేయా లని తెలిపారు. వంటలు వండే ముందు సరుకులను మంచిగా కదగాలనీ తెలిపారు. జిల్లాలో ప్రతీ ఇన్స్టిట్యూట్ కు ఆయా ప్రిన్సిపాల్ లతో కమిటీల ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కమిటీ ప్రతీ రోజు విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించాలని, విద్యార్థులతో భోజనాలు చేయాలని తెలిపారు. మండల మానిటరింగ్ అధికారులు ఆయా మండ లంలోని స్కూల్స్, హాస్టల్ లను మానిటరింగ్ చేయాలని అన్నారు. ఫుడ్ ఇంచర్జీలకు, వంటలు వండే వారికి అవసరమైన శిక్షణ, సూచనలు అందించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు వచ్చినపుడు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కు తెలియజేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లా, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ పాఠశాలల్లో/ఇన్స్టిట్యూట్ లలో కమి టీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీ లు ఆయా ఇన్స్టిట్యూట్ లను విజిట్ చేసి విద్యార్థులతో పాటు భోజనాలు చేయాలని తెలిపారు. అంతకుముందు ఫుడ్ ఇన్స్పెక్టర్ శిరీష పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వేడి భోజనం విద్యార్థులకు అందించాలని, చేతులు శుభ్రంగా కడగాలనీ తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించే (మిగతా 2లో)



# ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కళాశాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను (మిగతా 2లో)

# లింగంపేటలో బారీ పురాతన మర్రి వృక్షం నేలకొరిగింది

### - విరిగిన విద్యుస్తంభాలు
### - త్రుటిలో తప్పిన ఘోర ప్రమాదం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రమాదకర మర్రి వృక్షం శనివారం ఉదయం 6 గంటలకు నేలకొరిగింది.మండల కేంద్రంలోని అజయ్ ఆసుపత్రి ముందర ఉన్నా పురాతన బారీ మర్రి వృక్షం ప్రమాదకరంగా మారడంతో ఇట్టి విషయాన్ని కాలనీవాసులు పలుసార్లు ఉన్నతాధి కారులకులకు, ఆర్ అండ్బీఐ అధికారులకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇదే మరి (మిగతా 2లో)





# కేంద్ర మంత్రిని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే

### - రహదారులకు నిధులు మంజూరు చేయాలని వినతి

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ నియోజక వర్గంలో రోడ్లు, రహదారి వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్లు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్గారీ ని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి (మిగతా 2లో)

# నాగిరెడ్డి పేట్ లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### - పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య , నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలో గ్రామానికి చెందిన అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శు క్రవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడి పూజను అయ్యప్ప మాలధారులు ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు చేసి, అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సంర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి మహా పడిపూజ మహెూత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రజలందరిపైన అయ్యప్ప స్వామి వారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆరోగ్యంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, కాంగ్రెస్ నాయకులు,మండల అయ్యప్ప స్వాములు, గురుస్వాములు, స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి జిల్లా లో 30,30 (ఎ )

# పోలీస్ యాక్ట్ అమలు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలుఉందని జిల్లా ఎస్.పి. సిహెచ్. సింధు శర్మా ఐ.పి.ఎస్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( డిసెంబర్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటుకామారెడ్డి జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, (మిగతా 2లో)

# కేటీఆర్. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్. కుట్రపన్ని ప్రభుత్వంపై ఫుడ్ పైజనింగ్ కుట్ర

## - డి సి సి అధ్యక్షులు కైలాష్ శ్రీనివాసరావు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ??ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, రిటైర్డ్ బ్యూరోక్రాట్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ చూసి ఇక బిఆర్ఎస్ పార్టీ అంతరించిపోతుందని భయపడి కాంగ్రెస్ పథకాలపై దుష్ప్రచారం చేస్తున్నారు..రైతు భరోసా ఇచ్చాము.. ఒకే దఫా 19 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి 70 శాతం మంది రైతులకు లబ్ధి పొందేలా చేశాం ఇంకా 3 వేల కోట్లు రుణము చేయబోతున్నాం దీనిపై కూడా రైతులకు రుణమాఫీ కాలేదని కుట్ర పన్నుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ హాస్టల్స్ లో



డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం తో పేద విద్యార్థులలో విద్య పట్ల ప్రభుత్వ చర్యల పట్ల ఆసక్తి, విశ్వసనీయత పెరిగింది.. దీన్ని దెబ్బతీసి ప్రభుత్వ ప్రతిష్ఠతను దిగజార్చేందుకు విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న భారీ కుట్ర నే ఈ ఫుడ్ పాయిజన్.. అధికారం లో ఉన్నపుడు బిఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు దోచుకున్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి దోచు కొని నాశనం చేసిన బిఆర్ఎస్ .లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాళా తీశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుంది .. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రతి అభివృద్ధి పై ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలపై బిఆర్ఎస్ అబద్దాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పూట గడుపుకుంటుంది 50 వేల ఉద్యోగాలు 10 నెలలలో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.. 10 ఏళ్లలో చేయలేని పనులు ఒక సంవత్సరంలో చేసి చూపించాము. ఇచ్చిన హామీల.ప్రకారం మహిళలకు బస్ ఉచిత ప్రయాణాలు, 200 యూనిట్ల కరెంట్, 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్య శ్రీ పథకాలు లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు. పట్టణ యువజన అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. లీగల్ సెల్ అధ్యక్షులుదేవరాజు గౌడ్. కౌన్సిలర్ ప్రసాద్. యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్(చందు) పంతులు శీను. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



డిసెంబర్ 1 నుండి 9 వ తేది వరకు జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుండి 9 వరకు జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. శాఖల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖాపరంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల విజయగాధాలను తెలిపే విధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



కాంగ్రెస్ ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అలాగే ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు కింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ కు ఎల్లారెడ్డి మండల రైతు సోదరులందరి తరఫున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ జడ్పిటిసిలు, ఉషా గౌడ్, గాయాజోద్దీన్ ,తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ షకవాత్ అలి, విద్యాసాగర్, తిరుపతి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పిఎసిఎస్ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, సాయిబాబా గౌడ్ , రఫిక్,మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్,సాయిబాబా ఆశమొల్ల, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్ ఖాద్రి,మత్తమాల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కోడూరి దావిధ్, సీనియర్ నాయకులు పెంటారెడ్డి, అమర్ గౌడ్, మహేందర్ ,సాల్మన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో రిలే దీక్షలు

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ లో శనివారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద బోధన్ ఆర్డీవో ఆఫీస్ వద్ద వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే దీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి యే.శాలగంగాధర్ మాట్లాడుతూ., కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు బీడీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల 6000వేలు వృద్ధులకు వితంతులకు బీడీ కార్మికులకు నెలకు 4000 ప్రతినెల ఐదు తేదీలోపు పెన్షన్లు ఇవ్వాలి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి. అంతాదయ కార్డులు ఇవ్వాలి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలి కొత్తగా దరఖాస్తు పెట్టిన పెన్షన్ దారులకు అందరికీ కొత్త పెన్షన్ ఇవ్వాలి ప్రభుత్వ ప్రవేశపెట్టిన అన్ని పథకాలలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలా లేని పక్షంలో డిసెంబర్ 9 తారీకు చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా ఉంటుంది దీనికి పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వికలాంగులు వితంతులు బీడీ కార్మికులు తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.షాల గంగాధర్, జిల్లా కోశాధికారి రామ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్, జిల్లా సహాయ కార్యదర్శి సాయమ్మ, గోపాల్ గౌడ్, రాకేష్ వర్మ, శంకర్, అడప సాయిలు, బద్దం లక్ష్మణ్, సాయిలు, సవిత, లక్ష్మి, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగ సంబరాలను వీక్షించిన రైతులు

**సూర్య రాజంపేట**



రైతు పండుగ సంబరాలను రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం వీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ లో జరిగే రైతు పండగ - భారీ మహాసభను వీడియో కాన్ఫరెన్స్ (వీసీ ) ద్వారా వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం రైతులతో ముఖ ముఖి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారిణి శృతి, రాజంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో వెంకటేశ్వర శర్మ, రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్,ఏ ఏం సి డైరెక్టర్లు బాలరాజు, సాయ గౌడ్, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత కలిగి ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తరచూ విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ నిర్వహించాలని సూచించారు. గడువు ముగిసిన సరుకులను వాడకుండా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో /జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్ నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా విద్య శాఖాధికారి రాజు, మండల విద్యాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో బారీ పురాతన మర్రి వృక్షం నేలకొరిగింది.

(మొదటి పేజి తరువాయి)



వృక్షం జనం తిరిగే సమయంలో పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని పేర్కొ న్నారు. గతంలో సూరాయిపల్లి గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి లింగంపేట్ మండల కేంద్రంలో పురాతన మర్రి చెట్టు పడి మృతి చెందాడని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఉన్న పురాతన ప్రమాదకర మర్రి వృక్షాలను తొలగించాలని వారు కోరారు. నేలకొరిగిన మర్రి వృక్షం విద్యుత్ స్థంబాలపై పడడంతో సొసైటీ కాంప్లెక్స్, అజయ్ ఆస్పత్రి, ఎమ్మార్వో,మండల పరిషత్ కార్యాలయం, జూనియర్ కళాశాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. నేలకొరిగిన బారీ మర్రి వృక్షాన్ని ఆర్అండ్బి అధికారులు జెసిబిలతో తొలగించారు. ట్రాన్స్కో అధికారులు నేల కొరిగిన విద్యుత్ స్తంభాలను మరమ్మతులు చేసి విద్యుత్ పునరుద్ధరించారు.

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ ను,నర్సింగ్ విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రవేశాలు పూర్తి స్థాయిలో జరిగాయా? బోధనా తరగతులు సక్రమంగా కొనసాగుతున్నయా?అని ఆరా తీశారు. నర్సింగ్ కాలేజ్,స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ,ప్రధాన రహదారి నుండి కాలేజీ వరకు రోడ్డు నిర్మాణం,ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కంపోనెంట్ నిధులతో రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంజూరీ లభించిన పనులను తక్షణమే ప్రారంభించాలని,వివిధ దశలలో పెండింగ్లో ఉన్న ఇతర పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ మోనికా విలసిని,తహశీల్దార్ ఆకుల శేఖర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే.

(మొదటి పేజి తరువాయి)

కోరారు. ఢిల్లీలో జరిగిన సమావేశానికి హాజరైన తెలంగాణ బిజెపి ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరయ్యారు. దీనిలో భాగంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కేంద్ర మంత్రిని కలిసి పలు విజ్ఞప్తులు చేసినట్లు చెప్పారు. ఆర్మూర్ నియోజకవర్గం నుండి నిర్మల్ కు ఫోర్ లైన్ రోడ్లు, రహదారులు. ఆర్మూర్ నుండి నందిపేట్ మీదుగా నిర్మల్ వరకు రోడ్ల విస్తరణ చేయాలని కోరారు. అలాగే నందిపేట్ నుండి నవీ పేట్ వరకు ఫోర్ లైన్స్ రోడ్లు, కేంద్రం నుండి రింగ్ రోడ్లు వంతెనల నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బిజెపి ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా లో 30,30 (ఎ )పోలీస్ యాక్ట్ అమలు

(మొదటి పేజి తరువాయి)

పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

# మౌలాన్ ఖేడ్ కు బిటి రోడ్డు వెయ్యాలని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు వినతి పత్రం

### - భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు కుసల కంటి సాయిలు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మౌలాన్ ఖేడ్ గ్రామానికి బీటి రోడ్డు లేకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా వర్షాకాలంలో గ్రామానికి రావాలంటే మోఖాలి లోతు బురదలో నడుచుకుంటూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చేరుకోవాల్సి వస్తుందని , ఆవేదన చెందుతున్నారు శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డికి రాగా రాత్రి మౌలాన్ ఖేడ్న గ్రామ యువకులతో కలిసి భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు శుక్రవారం రాత్రి వినతి పత్రం ను అందించి మౌలాన్ కేడ్ గ్రామానికి బీటీ రోడ్డు లేక గ్రామస్తులు వర్షాకాలంలో ఎన్నో ఇబ్బందులకు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు అనంతరం భవన నిర్మాణ కార్మిక అధ్యక్షుడు కుసల కంటి సాయిలు,





యువకులు మాట్లాడుతూ మౌలాన్ ఖేడ్ గ్రామానికి రోడ్డు మంజూరు చేయించడం , దానికి సంబంధించిన జీవో కాఫీని విడుదల చేయడం చాలా సంతోషకర విషయం అని త్వరగా ఆ రోడ్డు పనులు పూర్తిచేసి గ్రామ ప్రజల కష్టాల తీర్చాలని వర్షాకాలంలో రోడ్డు నడవలేని స్థితిలోవుంటుందని ఆ రోడ్డు నుండి పోవాలంటే నరకయాతన పడాల్సిన పరిస్థితి ఉంది రాత్రి వేళలో ఆ రోడ్డు నుండి వెళ్లాలంటే భయం ఆ గుంతల్లో ఇప్పటికే చాలామంది పడి గాయాల పాల అవ్వడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే త్వరగా ఆ రోడ్డు పనులు మొదలుపెట్టి గ్రామ ప్రజల కష్టాలు తీరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు తర్వాత స్థానిక ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించరు, మంజూరు చేయించి జీవో విడుదల చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ మరియు భవన నిర్మాణ రంగాల కార్మిక నాయకులు. విలేజ్ అధ్యక్షుడు కుసుల కంటి సాయిలు పుట్ల చంద్రశేఖర రావు, శ్రీశైలం, రమేష్ శ్రీనివాస్. లక్ష్మణ్ ,సిద్దు ,అశోక్ ,శేఖర్ రాజు, తదితరులు పాల్గొన్నారు

# లింగంపేట్ నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై సుధాకర్ ను కాంగ్రెస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు మండల నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ సుప్పాల రాజు,టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,సమన్వయ కమిటీ సభ్యులు సాయి కుమార్,కాంగ్రెస్ నాయకులు డిష్ అశోక్, భాస్కర్ గౌడ్,కౌడ రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేసిన పీవీఆర్

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటురి వినయ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధిత మహిళకు 2.50 లక్షల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# కాంగ్రెస్ ను విమర్శించే హక్కు బిఆర్ఎస్ కు లేదు. ఖండించిన సిపిఐ నాయకులు.

**సూర్య ఆర్మూర్**




పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు సరైన పాలన అందించలేని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించే హక్కు లేదని సిపిఐ నాయకులు అన్నారు. పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం డివిజన్ కార్యదర్శి ఆరేపల్లి సాయిలు మాట్లాడారు. టిఆర్ఎస్ నాయకులు దీక్ష దివాస్ పేరుతో ఉద్యమాలు చేయడాన్ని ప్రజలు ఎవరు నమ్మడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి చేతిలో బంది అంటూ చేస్తున్నారు ఆరోపణలలో ఎలాంటి నిజం లేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ దాహానికి బలైంది అన్నారు. అధికారం కోల్పోయిన కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని ఆరోపించారు. నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరుతో సొంత ఖజానాను నింపుకున్నారని పేర్కొన్నారు. 10 ఏళ్లలో నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేని పరిస్థితి దాపురించి ఉండేదన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన జీవన్ రెడ్డి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయలేని అసమర్థుడని ఎద్దేవా చేశారు. దొంగ ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శీను, మంగ, మోహన్, నగేష్, హలీం పాల్గొన్నారు.

# భోజనశాలను పరిశీలించిన మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకులు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్న సందర్భంలో పాఠశాలలోని భోజనశాలను మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టె భోజనం నాణ్యతతో ఉండాలని, లేని పక్షంలో అధికారులను మరియు ప్రభుత్వాన్ని నిలదీయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలోనూ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగ్గా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏక్కడ చూసిన వైఫల్యాలు కనిపిస్తున్నాయని దుయ్యబట్టారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని చదువులను రాబోయే రోజులలో ఉన్నత స్థానంలో ఉంచాలని అన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారులను నిర్బంధించడం జరుగుతుందని హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, మాజి మండల జనరల్ సెక్రెటరీ మైపాల్ బల్దేవ్, అంజయ్య, లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, పూసల లింగం పాల్గొన్నారు.

## జీవశాస్త్రం సబ్జెక్టుకు వంద మార్కులు కేటాయించాలి

**సూర్య కామారెడ్డి**



శనివారం రోజున తెలంగాణ బయో సైన్స్ ఫోరం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారి రాజు గారికి 2024-25 అకాడమిక్ ఇయర్ నుండి 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు జీవశాస్త్రం పరీక్షలలో వంద మార్కులు కేటాయించాలని, వాటిని పదవ తరగతి మెమోలు వేరుగా చూపించాలని, అదేవిధంగా నూతన విద్యా విధానంలో సైన్స్ కు సూచించిన ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఉన్నత విద్యలో ఐఐటి నీట్ వంటి పోటీ పరీక్షల దృష్ట్యా ఆరు , ఏడవ తరగతిలో ఉన్న సామాన్య శాస్త్రంలో జీవశాస్త్రం మరియు ఫిజికల్ సైన్స్ గా పుస్తకాలను ప్రచురించి ఆయా సబ్జెక్టు టీచర్ల చేత బోధించేలా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు విడుదల అయ్యేలా, జీవశాస్త్రముకు వారంలో 6 పీరియడ్లు మరియు ఒక పీరియడ్ను ప్రయోగశాల నిర్వహణకు కేటాయించాలని, కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బయోసైన్స్ ఫోరం కామారెడ్డి జిల్లా, అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణకర్ రావు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, కోశాధికారి సురేష్, బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరహరి రాజు, జీవశాస్త్ర సీనియర్ ఉపాధ్యాయులు %ూుఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, నాగభూషణం, పూర్ణ రావు, మల్లేష్, ప్రవీణ్ కుమార్ మరియు 20 మంది జీవశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక తరగతులు..

**సూర్య రాజంపేట**

అక్కాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో '%జ%' గ్రేడ్ వెనుకబడిన విద్యార్థులు విద్యార్థినులకు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తరగతులు ప్రతిరోజు సాయంత్రం 5.00 నుండి 7.00 గంటల వరకు నిర్వహించబడతాయి.ఈ ప్రత్యేక తరగతులు గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనంలో ర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా గ్రామ పెద్దల సహకారంతో నిర్వహణలో ఉంది. మాజీ సర్పంచ్ గడ్డం మమతబాబు. మాజీ ఎంపీటీసీ లత రమేష్. ఉపసర్పంచ్ ఏలయ్య.గ్రామ పెద్దలు పి. బాలచంద్రం, సి. వెంకట్ రెడ్డి, దేవచాంది, లింగం తదితరులు పాలుగోన్నారు.ఈ తరగతుల నిర్వహణకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు . ఏసురత్నం, మోహన్, వి.వి. మనిత, రజిత, రవళి తదితరులు సమన్వయంగా పనిచేస్తున్నారు.వెనుకబడిన విద్యార్థుల విద్యా నైపుణ్యాలను మెరుగుపరచడంలో ఈ తరగతులు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులు తమ బోధన సామర్థ్యాన్ని పెంచుకొని మంచి ఫలితాలను సాధించాలని పాల్గొన్న అతిథులు ఆశిస్తున్నాం తెలిపారు.



# కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య- బిక్కనూర్**



కుష్టు వ్యాధి రహిత రాష్ట్రంగా మార్చేందుకు రాష్ట్ర ఆరోగ్య వైద్యశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 2వ తేదీ నుండి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు నిర్వహించే ఇంటేంటి సర్వేను ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పకడ్బందీగా నిర్వహించాలని, మండలంలోని పెద్దమల్లారెడ్డి ఏఎన్ఎం హేమలత సూచించారు. శనివారం గ్రామంలోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో ఆశా కార్యకర్తలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సర్వేలో ఎలాంటి అవాంచిత మచ్చలు ఉన్నా వైద్య సిబ్బందికి తెలుపాలని, సర్వేకు వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకరించి కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రాణి, ఆశా కార్యకర్తలు లక్ష్మి, కళావతి గ్రామస్తులు పాల్గొన్నారు

## సామాజిక డాటా ఎంట్రీ 80% పూర్తి: ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా డాటా ఎంట్రీ 80% పూర్తయిందని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాటా ఎంట్రీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు, మరో రెండు రోజుల్లో 100% పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించినట్లు ఆయన చెప్పారు

## నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**సూర్య రెంజల్**



విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలని ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాలు అయినా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, పంచాయతీ కార్యదర్శి సల్మాన్ ఖాన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతు పండగ సంబరాలు

**సూర్య మోర్తాడ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రైతు పండగ సంబరాలు ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద జరుపుకోవడం జరిగిందని డి సి సి బి డైరెక్టర్ మోత్కూ భూమన్న అన్నారు. శనివారం విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీ, క్వింటాలు వరి దాన్యానికి 5 వందల బోనస్, ఉచిత విద్యుత్, తదితర అంశాల పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు. మొదటి విడత రైతు రుణమాఫీ జరిగినప్పుడు ఇందులో పేర్లు రాని రైతులకు డబ్బులు రావని కొంతమంది ఎగతాళి చేశారన్నారు. ప్రస్తుతం రెండవ విడత రైతు రుణమాఫీ రైతులకు



రావడంతో మాటమారుస్తున్నారని తెలిపారు. అవాకులు చవాకులు వాగినా వారికి ఇది చెంపపెట్టు లాంటిదని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకొంటుందనే దానికి ఉదాహరణ ప్రస్తుతం రైతు రుణమాఫీ చేయడమే అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్షంగా ముందుకు వెళుతున్నదని అభివృద్ధి పనులను ఎవరు అడ్డుకున్న ఆపలేరన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో సొసైటీల ద్వారా దాన్యాన్ని సేకరించడం జరుగుతోందన్నారు. రైతుల వద్ద వరి ధాన్యం సేకరించినప్పుడు గతంలో కడ్తా పేరున దోపిడీ చేసేవరన్నారు. ఇప్పుడు కడ్తా దోపిడీ నుండి కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి కల్పించిందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమన్నారు. మండలం పరిధిలో ఎక్కడ చూసిన రైతులు సంతోషంగా సంబరాలు జరుపుకొంటున్నారన్నారు. ఇదే ప్రజా ప్రభుత్వ పనితిరుకు నిదర్శనమన్నారు. ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వం గా చరిత్ర సృష్టిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మహిపాల్, కాశీరం తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్ కార్యాలయానికి ఫర్నిచర్ డొనేట్ చేసిన హైకోర్టు న్యాయవాది

**సూర్య,లింగంపేట్**

లింగంపేట మండల కేంద్రంలో ఉన్న తహసిల్ కార్యాలయానికి 50 వేల విలువచేసే ఫర్నిచర్ ను శనివారం హైకోర్టు న్యాయవాది మొహిన్ ఖాద్రి డొనేట్ చేశారు.ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ సంగమేశ్వర్,అయ్యప్ప స్వాములు సంగన్న గారి రవిగౌడ్,గౌతమ్,లక్షణాల గౌడ్, సంతోష్ గౌడ్,దత్తు,విశాల్ గౌడ్,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల ఎం.పీ.పీ .ఎస్ పాఠశాలలో లో ఆర్ బి ఎస్ కే తాడ్వాయి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలు ఇవ్వడానికి నిర్ణయించి కంటి అద్దాలను ఆర్డర్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లొ వైద్యులు హరీష్ గౌడ్, దివ్య ఫార్మాసిస్ట్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు కవిత, సునీల్ గంగమోహన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు...

## ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**సూర్య రాజంపేట**

వేల్పుగొండకు చెందిన సందుగారి భరత్ కుమార్(32) అనే యువకుడు ఇటీవల స్వర్గస్తులైనారు. అట్టి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజర్ షరీఫ్ అద్వర్యంలో శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇట్టి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాజేశ్వరరావు. సిద్దయ్య. పరశురాములు. తిరుపతి దేవరాజు నర్సింలు రాజయ్య పాల్గొనడం జరిగింది.





## బైండ్ల పోచన్న కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజితవెంకట్రాంరెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన భైండ్ల పోచన్న వాళ్ల నానమ్మ శుక్రవారం చనిపోయిన విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డిశని వారం వెల్లుట్ల గ్రామానికి వెళ్ళి భైండ్ల పోచన్న వాళ్ల కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ, మాజీ ఎంపిటిసి శకవాత్ అలి, వెల్లుట్ల గ్రామ మాజీ సర్పంచ్ గంట సాయిలు, యామ సాయిలు తదితరులున్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సూర్య మాక్లూర్**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పండుగ పేరుతో శనివారం రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించారు.మాక్లూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు వేదికలో రైతులతో వీడియో కాన్ఫరెన్స్ రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులు దండగా అన్న వ్యవసాయాన్ని పండుగల మార్చి రైతు సంక్షేమనికి పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది.రైతు బోనస్ తో వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ భూరోల్ల అశోక్,ఏఎంసి డైరెక్టర్ వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్,దయాకర్ రావు,గంగాధర్ గౌడ్,తహశీల్దార్ ఆకుల శేఖర్,మండల వ్యవసాయ అధికారిని పద్మ, మండల రైతాంగం,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ గౌడ్ మృతి పట్ల ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సంతాపం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఓ మంచి నాయకున్ని కోల్పోయిందని ,శ్రీధర్ గౌడ్ తన మంచి అనుచరుడని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుతున్నట్లు తెలిపారు అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## లింగంపేట్ నూతన ఎస్సైని సన్మానించిన దళిత నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై సుధాకర్ ను పోల్కంపేట్ దళిత కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు కీసరి ఎల్లమయ్య, ఉపాధ్యక్షులు కీసరి రాములు శనివారం శాలువాతో సన్మానించి బొకేను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని వారికి తెలిపారు.



## ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి పే స్కేల్ అమలు చేయాలని శనివారం ఎల్లారెడ్డి విద్యా వనరుల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పే స్కేల్ కల్పిస్తామని హామీ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు వారికి మద్దతుగా పిఆర్టియు మండల అధ్యక్షులు శ్రీనివాస్ సంఘ నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా మామిడి రమేష్ , శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని ఏల్లుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు.

## అనారోగ్యంతో కళ్యాణి మాజీ ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్ మృతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శర్వాయి గారి శ్రీధర్ గౌడ్ 49 శనివారం హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. శ్రీధర్ గౌడ్ మృతి పట్ల ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా సంతాపం వ్యక్తం చేశారు

## లింగంపేట్ నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై సుధాకర్ ను కాంగ్రెస్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో కలిసి శాలువతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లా డుతూ శాంతి భద్రతల పరిరక్షణకు మండల నాయకులు,ప్రజలు సహక రించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ సుప్పాల రాజు,టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,సమన్వయ కమిటీ సభ్యులు సాయి కుమార్,కాంగ్రెస్ నాయకులు డిష్ అశోక్, భాస్కర్ గౌడ్,కొడ రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేసిన పీవీఆర్

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికీ చెందిన లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధిత మహిళకు 2.50 లక్షల ఎల్ఓసి ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.